# కౌత్స్య

(హిమాలయ యోగినుల యథార్థ అనుభవాలకు కాల్పనిక సామాజిక కథనం)




రచన

**ఆచార్య రాణి సదాశివమూర్తి**

(కేంద్రసాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత)

**కాత్య**

హిమాలయ యోగినుల యథార్థ అనుభవాలకు కాల్పనిక సామాజిక కథనం

**రచన**

**ఆచార్య రాణి సదాశివమూర్తి**

కేంద్రసాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత

ప్రథమ ముద్రణ : 2018

ముద్రిత ప్రతులు : 1000

© రచయితవే

**ప్రకాశకులు :**

**శివ తరుణీ పబ్లికేషన్స్**

'సుమేరు', 23-2-204, ప్లాట్ నెం : 17, టి.టి.డి. ఫేజ్ – II ప్లాట్స్.

యం.ఆర్.పల్లి, తిరుపతి - 517502

# కాత్య

కాత్య జీవితంలో ఎత్తుపల్లాలన్నీ చూసిన వనిత. బాల్యంలోనే జీవితం అంటే ఇది అని మధ్యవయస్సులో చూడవలసిన చూడరాని రుచులను చూసింది.

ఆమెకు జీవితంలో అనుబంధాలు, మాధుర్యాలు తెలియవు. జీవితంలో కారం తెలుసు. ఉపకారాలను పొంది ఆమె ఉప్పు తిన్నవారూ ఉన్నారు. కాని ఆమెకు కన్నీటి ఉప్పదనాన్ని చవి చూపించినవారే వారంతా. జీవితంలోని వగరు తెలుసు. జీవితంలోని పులుపు తెలుసు. జీవితంలోని చేదు తెలుసు. కాని తియ్యదనాన్ని చూడాలని ఆమె ఎప్పుడూ అనుకోలేదు. తీపి ఆమెను దరిచేరలేదు. జీవితం అంటే ఆమెకు అయిదే రుచులు. ఆరవ రుచి తియ్యదనం ఉందని ఎవరైనా చెబుతే ఆమె మనసు లోతులలోంచి నవ్వుతుంది. అవే ఆమె నవ్వే క్షణాలు. ఏ గుడిలోనో ఎవరైనా ’" సుఖీభవ"అంటే ఆమె అప్పుడూ నవ్వుతుంది. సుఖమేదో తన జీవితంలో తొంగి చూడబోతోందని కాదు.

ఆమె జీవితంలో సుఖం నేతిబీరకాయలో నెయ్యి వంటిదని. ఆమె జీవితాన్ని బయటనుంచి చూసే వారికి ఎవరికీ ఆమె కష్టాలు తెలియవు. చూసేవారికి ఆమె ఒక కదిలే అజంతా శిల్పం.

మౌనరాగాల శిల్పవిపంచి. ఆమె అభిమానాన్ని ఆహారం చేసుకుని జీవిస్తోంది. ఆత్మాభిమానాన్ని వస్త్రాలుగా ధరిస్తుంది.

రైలుప్రయాణంలో మనం ప్రయాణించే బోగీలో ఎంతమంది ఉన్నా మనం ప్రయాణం మనదే. ఎక్కేదీ మనం ఒక్కరమే. దిగేటప్పుడూ మనం ఒక్కరమే. మధ్యలో ఎక్కేవారిని కాని దిగేవారినికానీ మనం ఎప్పుడూ గుర్తుపెట్టుకోం. అందరూ కలల్లో నీడలు లాంటి వాళ్ళు. కాత్యా కు జీవితం ఒక రైలు ప్రయాణం. ఆమె ప్రయాణం ఏకాకి ప్రయాణం. అన్ని పాత్రలూ నీడలే.

ఆమె జీవితానికి ప్రేక్షకులే కాని జీవితంలో ప్రవేశించినవారు లేరు. ఎవ్వరూ ఆమె జీవితంలో పాత్రలు కావాలని కోరుకున్నవారు లేరు. అలాచూస్తూ చూస్తూండగానే నాలుగుపదుల వయస్సు పైబడింది. ఒక్కసారి మనమూ ఆమె జీవితంలోకి తొంగి చూద్దాం.

తల్లిదండ్రులు అంత స్థితిమంతులేమీ కాదు. తండ్రి వ్యాపారం. అయిదెకరాల పొలం. వరి పండేది. వానలు సరిగా లేకపోయినా, అతిగా కురిసినా అప్పుడప్పుడు పంటలు మారుస్తూండే వాడు.

వారి కుటుంబం గడవటానికి లోటు లేకుండా ఉండే కుటుంబం. పేర్లు చెప్పుకోవలసినంత ఏమీ లేవు. తండ్రిని బామ్మ " ఒరేయ్! అబ్బాయి!" అని పిలిచేది. అందుకే ఊరంతా కూడా "అబ్బాయిగోరని" పిలిచేది. కోడలిని ఆవిడ " కోడలుపిల్లా" అని పిలిచేది. ఊరోళ్లకి కూడా " కోడలు పిల్లా!" అనే. పెళ్ళయిన అయిదేళ్ళకి నీళ్ళోసుకుంది కోడలుపిల్ల. నెలలు మామూలూగానే

నిండాయి. " అబ్బాయికి" పుట్టేది మగపిల్లాడైతే బాగుంటుందని ఒక చిన్న కుతూహలం.
వాళ్ళ ఊళ్ళో ఆసుపత్రి లేదు. మంత్రసాని పురుడుపోసింది. ఆడబిడ్డ పుట్టింది. " అబ్బాయి" పురిటి గదికి రాలేదు. పిల్లని చూడలేదు. తన పొలంలో తను నాటిన విత్తనాలు మొలకెత్తితే ఎటువంటి భావనో అటువంటి భావనే తప్ప ఇంకేమీ లేదు. పచ్చిబాలింత "కోడలిపిల్ల" కూడా భర్త వచ్చి చూడాలి అనుకునేది కాని అంతకంటే ఆశించింది లేదు. ఆమె పుట్టింటివారికీ అంత ఆస్థ లేదు. వారు ఆస్తిపరులు కాదు మరి. మహాలక్ష్మి పుట్టింది అని చెప్పుకోవటానికి. పండగ చేసుకోవటానికీను. బామ్మ ఆ శిశువు కు తమ ఇంటికి దగ్గరలో ఉన్న పూజారిగారిని పిలిపించి పూజా అదీ చేయించి తొలిసెలచివరిలో " కాత్య" అని పేరు పెట్టించింది. ఊరికోసం "అబ్బాయి" పూజలో కూర్చున్నాడు.
పిల్ల పుట్టిన నలభయ్యవరోజు. కోడలిపిల్ల తిరిగి వంట ఇంటి పనుల్లో ప్రవేశించింది. వాళ్ళ ఇల్లు ఎత్తరుగుల ఇల్లు. చాలా పాత ఇల్లు. ఇటుకలు పేర్చి కట్టిన మెట్లు. మెట్లుదిగి పెరటిలోకి వెడితే బావి. ఆ బావిలోంచి నీళ్ళు తీసుకుని వచ్చి వంటా వార్పుకి ఉపయోగించుకోవాలి. వారికి వంటకి, తినటానికి, తాగటానికి ఏమంత ఎక్కువ అక్కరలేదు రెండు, మూడు బిందెలు చాలు. మిగిలిన పనులకు బావిదగ్గరే. ఒక రోజు .. అది పిల్ల పుట్టిన నలభై ఎనిమిదవ రోజు. నీళ్ళబిందె చంకలోకి ఎత్తుకుని మెట్లెక్కుతోంది

కోడలిపిల్ల. ఎనిమిదవ మెట్టు ఎక్కింది. ఎక్కటమే తెలుసు. లోపలికి అడుగు పెట్టలేదు. ఆ మెట్టు మధ్య ఇటుక కదిలింది. ఆ ఇల్లాలు బిందెతో పాటు వెనక్కి తుళ్ళింది. ఆ ఇంటి కోడలి పిల్ల ఉసురు ఆగి పోయింది. ఊరంతా వచ్చి చూసి వెళ్ళింది. "అబ్బాయి" కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. అవి మాత్రం ఊరికోసం కాదు. తన జీవితభాగస్వామి వెళ్ళిపోయింది. అప్పుడు ఉయ్యాలలో ఉన్న " కాత్య" ని చూశాడు. పరికించి చూశాడు. అప్పటికే తల్లిని మింగిన పిల్ల అని చూడవచ్చిన జనమంతా తలో మాట ఆ పసికందు పై విసిరి వెళ్ళిపోతున్నారు. " అబ్బాయి" కాత్యను చూసే చూపులు కూడా ఆ శిశువును ప్రశ్నిస్తున్నాయి. "ఔనా? ఊరివాళ్ళు చెప్పినవి నిజమేనా?" అని. పసికందు సమాధానం ఏమిస్తుంది. పెద్దగా నిట్టూర్పు విడిచి అతను వెళ్ళి పోయాడు అక్కడినుంచి.

కాత్యకు, తల్లికి ఒక నెల రోజుల తల్లిపాలే ఋణానుబంధం. ఆ నెలరోజులలో వారిద్దరిమధ్యన ఉన్న అనురాగం ఎటువంటిదో పోయిన తల్లికి తెలుసేమో? మిగిలిన పసికందుకు మాత్రం తెలిసే అవకాశంలేదు. కాత్య బామ్మచేతిలోకి చేరింది. రోజులు నెలలు అయినాయి. నెలలు రెండు ఋతుచక్రాలుగా మారాయి. అబ్బాయి వ్యాపారం కొద్దిగా పెరుగుతోంది. పొలం అయిదెకరాల నుంచి పదెకరాలు పది నుంచి ఇరవై ఎకరాలు అయ్యింది. కాత్యపెరుగుతూనే ఉంది. నాలుగేళ్ళునిండాయి.

బామ్మ పోరుమీద, అబ్బాయికి తోడు కావాలనే ఒక లోపలినుంచి తోడుకుని వచ్చిన నిర్ణయం, బంధువుల ప్రోద్బలం, ఊరివాళ్ళ ప్రోత్సాహం ...

అబ్బాయికి ... రెండవ భార్యగా అమ్మలు ఇంటిలో అడుగుపెట్టింది. అమ్మలు మంచి ఆస్తిపరురాలు. ఇంటి తీరు మారిపోయింది. ఎక్కడచూసినా సిరులే. లక్ష్మీ తాండవమే. అబ్బాయి వ్యాపారం కూడా జోరందుకుంది. ఒకటి నుంచి చాలావ్యాపారాలు మొదలు పెట్టాడు. కోళ్లఫారం, గానుగ, ధాన్యపుమిల్లు, పశువుల దాణా కొట్టు ఇలా ఆ ఊరివాళ్ల అవసరాలకు అబ్బాయి ఆసరా అయ్యాడు. పొలంకూడా యాభై ఎకరాలయ్యింది.

అమ్మలు పేరుకు అమ్మలే కాని కాత్యకు అమ్మకాలేక పోయింది. పిల్ల పెరిగినకొద్దీ బామ్మ పోషణలో బాగానే పెరిగింది. కుందనపు బొమ్మలా ఉండేది. అయినా అమ్మలు కు మాత్రం నచ్చేది కాదు. ఎవరికో పుట్టిన పిల్లకి నేను అమ్మను ఎలాఅవుతాను? అని అమ్మలుకు తనకుతాను ప్రశ్నవేసుకునేది. అంతరాత్మ కాలేవు కాలేవు అనేది. అంతే మౌనంగా మరి నాలుగు సంవత్సరాలు గడిచాయి. ఈ నాలుగు సంవత్సరాలలో బామ్మ కాత్యకు ఆడపిల్ల ఎలాఉండాలో నేర్పేది. బామ్మచలవతో కాత్యకు ఒక ముక్కుపుడక, ఒక గొలుసు, కాలికి మువ్వలపట్టీలు అమరాయి. ఊళ్ళో ఎక్కడైనా సినిమా పాట వినిపిస్తే కాత్య కాలి పట్టీమువ్వలు ఘల్లు మనేవి. అమ్మలుకు ఎందుకో గుండెలు ఝల్లు మనేవి.

వెంటనే పగలైనా పడకటింటనిదురించే అమ్మలు చివ్వున లేచి వచ్చేది. కాత్య కాళ్ళమీద రెండుమూడు చింతబరికెలు విరిగేవి. వారించటానికి బామ్మ బలం చాలేది కాదు. పెళ్ళై అయిదేళ్ళయినా అమ్మలుకు పిల్లలు పుట్టలేదు. కనుక ఇంట్లో అమ్మలు బలం ఎక్కువ. అబ్బాయి మాట రోజు రోజుకీ బలహీనం. కాత్యకు అయోమయం. ప్రేమంటే ఏమిటో తెలియని వస్తువే.

బామ్మ మాత్రమే కాత్యకు కావల్సిన విషయాలు చూస్తూండేది. ఊళ్ళో తనతోటి పిల్లలతో ఆడుకునే అవకాశం కాత్యకు లేదు. కాత్య బామ్మతో పెరిగింది. బామ్మలాగే ఆలోచిస్తోంది. కాత్య మరో బామ్మే. ఇద్దరిలో చెరో రకమైన మౌనం. ఒకరిమౌనం నడతనేర్పేమౌనం. మరొకరి మౌనం జీవితాన్ని చదువుతూ ఎదిగే మౌనం.

కాత్యకు పదేళ్ళవయస్సు వచ్చింది. ఇక అమ్మలు ఉండబట్టలేక పోయింది. కాత్యను బయటకు పంపాలి. ఆలోచించింది. ప్రభుత్వ ఆశ్రమపాఠశాలలో చేర్పించమని అబ్బాయికి చెప్పింది. అబ్బాయి తలూపాడు. బామ్మ వద్దంటూనే ఉంది. కాని కాత్య ఊరు మారింది. పట్టణానికి దగ్గరలో ఉన్న పాఠశాలలో చేరింది. బహుశా అదొక్కటే అమ్మలు చేసిన మంచి పనేమో. పాఠశాలలో మంచీ చెడూ అన్నీ ఉన్నాయి. కాత్యకు ప్రతికూల పరిస్థితులలో కూడా తట్టుకోవటం అమ్మలు వల్ల వచ్చిన గుణం. ఆమె మౌనం సౌమ్యత అయ్యింది అందరికీ. కొందరు టీచర్లు జాలి చూపేవారు. కొందరికి మంచి

అభిప్రాయమే ఉండేది. కొందరికి చులకనభావమూ ఉంది. డబ్బున్నవాళ్లమ్మాయే కాని స్వేచ్ఛ ఉన్న అమ్మాయి కాదని. మరో రెండేళ్ళు గడిచాయి. కాత్యలో ఆడపిల్ల ని ఆమెస్కూల్ యూనిఫార్మ్ అంతగా కానబడనిచ్చేది కాదు. అప్పటికీ ఆమెను చూసేందుకు చాలాకళ్ళు ప్రయత్నిస్తూనే ఉండేవి. ఆమెలో బొమ్మ ఉంది. కనుక ఆ కళ్ళదాహం అలాగే అవిరైపోయేది తప్ప ఏ ఒక్క చూపునీ తనను చూడనివ్వలేదామె. స్కూల్ లో ఆమె చక్కగా చదువుకునేది. చదువంటే ఏమిటో తెలుసుకుంది. ఆడపిల్లకు చదువు అవసరం ఏమిటో అర్థం చేసుకుంది. ఏళ్ళు గడుస్తున్నాయి.

చదువుతోపాటు టీచర్ల శిక్షణలో కొద్దిగా జానపదనృత్యం, పాటలు పాడటం, ఆస్కూల్లో ఒక కేరళ టీచర్ భాగ్య దగ్గర కేరళ యుద్ధవిద్యలు నేర్చుకున్నది. కర్రపట్టి తిప్పటం నేర్చుకుంది. ఆశ్రమపాఠశాలలో ఇంటర్మీడియెట్ చదువు పూర్తిచేసుకుంది.

ఇంటికి వచ్చింది. ఈలోగా ఊళ్ళో చాలా మార్పులు చోటు చేసుకున్నాయి. పట్టణవాసపు ఛాయలు బాగా ముసురు కున్నాయి. ఇంటి కలవారితనం ప్రభావం కాత్యమీద లేదు. అమ్మలు లో మార్పులేదు. కాత్యపై ఆమెకు ప్రేమలేదు. కాని ఎదిగిన కూతురు కాత్యను చూసిన తండ్రి తన కూతుర్ని తొలిసారిగా నిశితంగా చూశాడు. తనకు ఒక కూతురున్నది అన్న

విషయం అతన్ని స్పృహలోకి తెచ్చింది. తానామెకోసం ఏం చేశాడు? పదే పదే అతని మనస్సు లో ప్రశ్న.

సమాధానం మౌనమే. ఈ అస్తంతా ఆమెదే కదా? ఇంక చేసేందుకేముంది అంటోంది అతని శబ్దంలేని నాలుక. అతని నాలుక మాట్లాడుతున్నా ఎవరికీ వినబడదు. వినబడేలా మాట్లాడటం మానేసి చాలా ఏళ్ళయింది. ఏదో చేయాలని తపన.

తను ఇంకాచదువుకోవాలి అనుకుంది. తండ్రితో తొలిసారి మాట్లాడింది. తండ్రి అడ్డు చెప్పలేదు. ఎందుకో అమ్మలుకు కూడా కాత్య ఇక్కడ ఉండటం ఇష్టం లేదు కనుక మళ్ళీ చదువుకోవటానికి పట్టణం పంపించింది. బామ్మలో అదే మౌనం. కాని తన మనవరాలు పెరుగుతున్న తీరుచూసి చాలా సంతోషం. నిండైన ఆడపిల్ల. కొడుక్కి మనుమరాలిగురించి చెప్పాలను కుంటుంది కాని. ఏమీ చెప్పలేదు. ఆమె కళ్ళు మాత్రం చాలా చాలా మాట్లాడుతాయి. ఒక్కొక్కప్పుడు బామ్మ చూపులంటే అమ్మలుకి కూడా భయమే. అది కారణం తెలియని భయం. కారణం లేని భయం మాత్రం కాదు. ఆ చూపులే బామ్మకు ఆయుధం. ఆచూపులే అప్పటికి కాత్యకు రక్ష.

డిగ్రీలో ఉండగా రెండవసంవత్సరం సెలవులకి కాత్య ఇంటికి వచ్చింది. బామ్మని కాలం తీసుకుని పోయింది. ఇప్పుడిక కాత్యకు డిగ్రీ పూర్తికావటానికి మరొక సంవత్సరం మిగిలింది. బామ్మపోతూ పోతూ తన చూపులలోని శక్తిని కాత్యకు

ఇచ్చేసింది. కాత్య చూపులో చూపు కలపాలంటే ధైర్యం కావాలి. అమ్మలు ధైర్యం చేసేది కాదు. బామ్మ పోయే సమయానికి కాత్య తల్లి తరఫువారు ఎవ్వరూ రాలేదు. వాళ్ళు ఎక్కడ ఉన్నారో ఏమయ్యారో కూడా ఎవ్వరికీ తెలియదు.

కాని అమ్మలు తల్లిదండ్రులు వచ్చి చేరారు. అమ్మలు తమ్ముడు కూడా వచ్చి చేరాడు. అమ్మలు తమ్ముడు మంచి మోతుబరి. ధనదాహం బాగా ఎక్కువ మనిషికి. మనుషుల్ని చూడటం తెలియదు. ఎందరి ఆస్తుల్ని కలుపుకుంటూపోయాడో అతనికే తెలియదు. ఇతనికీ చెప్పుకోవటానికి పేరులేదు. అబ్బాయిగారి బావమర్ది. అంతే. మరీ అయితే బుల్లబ్బాయి అనే వాళ్ళు కొంతమంది.

కాత్య అమ్మలునే ఇంతవరకూ అమ్మా అని పిలవలేదు. అమ్మలు పిలవనివ్వలేదు. ఇక అమ్మలు తమ్ముడిని ఏమని పిలుస్తుంది? కాని అతను మాత్రం ఇదిగో " కాత్యమ్మా" అని పిలుస్తుండేవాడు. ఏదో ఒక మాట కలిపి పలుకరిస్తూండేవాడు. నీ ఆస్తులు చూసుకోవాలమ్మా అంటూండేవాడు. కాత్య విని ఊరుకునేది. మళ్ళీ సెలవుల తరువాత పట్టణానికి మూడో సంవత్సరం చదువుకు బయల్దేరింది. బామ్మ పోయాక తండ్రికి కొంత దగ్గరయ్యింది. కాత్యకు ఏదో దారి చూపాలని అబ్బాయి మూగమనసు తపిస్తూండేది. కాని మాట పెగిలేది కాదు.

కాత్య డిగ్రీ పూర్తి చేసుకుని ఇంటికి వచ్చింది. అమ్మలు కాత్యని తొలిసారి కనులారా చూసింది అప్పుడే. అమ్మలుకి కూడా ఒక్కసారి ఏదో మనస్సులో ఆలోచన పుట్టింది. " నాకు పిల్లలు లేరు. తన భర్తసంతానం తన సంతానం కాదా? తమ తరువాత ఈ అస్తులకి వారసురాలు ఈమే కాదా? ఈమె పట్ల ఇంతకఠినంగా నేనెందుకు ఉండాలి? నేను ఎందుకు ఇంతకాలం ఇంత నిర్దాక్షిణ్యంగా ఉన్నాను?" అని. ఆమె కళ్ళు చెమర్చాయి. నీళ్ళు ప్రవాహమయ్యాయి.

మొట్టమొదటిసారి ఆమె కాత్యను ఆప్యాయంగా పలుకరించింది. "అమ్మా! కాత్యా! రా అమ్మా!" అని దగ్గరకి పిలిచింది. దగ్గరకి తీసుకుంది. తలనిమిరింది.

కాత్యకి అమ్మలు దగ్గర ఈ అనుభవం కొత్తే కాని ఆమెని వారించలేదు. ఎక్కడో మనస్సులో ఏదో తెలియని ఆనందమో? దు:ఖమో? ఏమో? ఏమో? ఏదో తెలియని అనుభూతి. అలాగే స్తబ్ధంగా ఉండి పోయింది. రోజులు గడుస్తున్నాయి. నెమ్మది నెమ్మదిగా. సెలవుల్లో కాత్య ఇంటిదగ్గరే ఉండి తరువాత ఏంచెయ్యాలి? పి.జి చెయ్యాలా? మరేమైనా చెయ్యాలా? అని ఆలోచిస్తూండేది. తండ్రి సంపాదించిన ఆస్తులమీద మాత్రం ఆమెకి ధ్యాసలేదు.

అమ్మలు అభిమానం మాత్రం పెరుగుతోంది. కాత్యకు ఉన్నింటిపిల్లగా కావల్సిన నగలూ నట్రా కొనాలని తన భర్తతో

చెప్పింది. అబ్బాయి మనస్సులో అన్నేళ్ళుగా ఉన్న కోరిక కూడా అదే. అతని మనస్సు స్వేచ్ఛావిహంగమయ్యింది. చాలా ఉత్సాహం చూపాడు. ఇద్దరూ ఏదో నిశ్చయించుకున్నారు.

ఒక రోజున అబ్బాయి, అమ్మలూ కార్లో పట్టణానికి బయల్దేరారు. వాళ్లతో పాటు కాత్య కూడా వెళ్లింది.

నగలషాపుకి వెళ్ళి ఎన్నో నగలు కొన్నారు. అనేకరకాలైన బట్టలు కొన్నారు. కారునిండా కాత్యకి కావల్సిన వస్తువులే. కార్లో ఇంటికి బయల్దేరారు. ముగ్గురి కళ్లల్లో మెరుపు. ముఖ్యంగా అబ్బాయి, అమ్మలూ వారిద్దరీ ఆనందానికి అవధుల్లేవు. వాళ్ళిద్దరూ కారు ముందుసీట్లో కూర్చున్నారు. అబ్బాయి కారు నడుపుతున్నాడు. వెనుక సీట్లో కాత్య కూర్చొని ఉంది. కారు ఊరుమలుపు తిరుగుతోంది. ఎదురునుంచి వచ్చిన చెరుకు ఫుల్లోడ్ లారీ కారునికబళించేసింది.

అమ్మలూ, అబ్బాయి మరి లేరు. కాత్య దిగ్భ్రాంతిలోంచి తేరుకోలేదు.

ఊరంతా ఒకటైంది. కాత్యని అనేవాళ్ళు కొందరు. అమ్మల్నీ, అబ్బాయినీ చూసి సానుభూతి చూపేవాళ్ళు కొందరూ. అమ్మలి చుట్టాలంతా చేరుకున్నారు. బుల్లబ్బాయి కుటుంబం కూడా ఇంట్లో చేరారు. పోయినవాళ్ళిద్దరికీ జరుగవలసినవన్నీ ఘనంగా జరిపించారు.

అందరూ వెళ్ళిపోయారు. బుల్లబ్బాయి కుటుంబం మాత్రం కాత్యతో ఉండి పోయారు. నెమ్మదిగా చట్టపరంగా ఆస్తులన్నీ కాత్యపేరు మీదకి మారటానికి కావల్సిన పనులన్నీ చేయించాడు బుల్లబ్బాయి. ఇప్పుడు ఆస్తులన్నీ ఆమె పేరుమీదకి వచ్చాయి. వ్యాపారాలన్నీ ఆమె పేరు మీదకి మారాయి.

ఆమె స్తబ్ధంగా ఉంది. జరుగుతున్నదేమిటో ఆమెకి అర్థంకావటం లేదు. ఆశపడకపోవటం అనేది ఆమెకి పుట్టిన దగ్గరనుంచీ అలవడిన గుణం. కాని తనకంటూ ఎవ్వరూ లేకపోవటం ఒక శూన్యవిశ్వంలో తాను ఉన్నభావన. ఏకాకితనం. కొంచెంసేపు నిదురిద్దామనుకుంటే ఏదో ప్రపంచంలో అతి ఎత్తైన ప్రదేశంనుంచి భూమి లోతులలోకి చీకటి గుయ్యారంలోకి పడిపోతున్న భావన. నిస్తేజంగా ఉంది.

అన్నివ్యాపారాలు, వ్యవసాయం అంతా మేనమామ చూస్తున్నాడు. ఎక్కడెక్కడినుంచో ఎవ్వరెవ్వరో వచ్చి " అమ్మా! మీనాన్న మాకు ఈ బకాయి చెల్లించాలి.

ఈ సొమ్ము లివ్వాలి. అంటూ ఏవో పత్రాలు తెచ్చి, అవితెచ్చీ, ఇవి తెచ్చీ చూపించీ బావిలోంచి నీరు తోడినట్టు డబ్బులు తోడుకుని తీసుకుని పోసాగారు.

మేనమామ నమ్మొద్దన్నా నిజం మనకు తెలియదు కదమామయ్యా! ఇచ్చెయ్యమని, తనవల్ల తన తండ్రికి చెడ్డపేరు రాకూడదని అడిగినవాళ్ళకి అడిగినంత ఇచ్చేసింది. మిగిలిన

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Katya**

* * *